క్లుప్తంగా

వేడుకగా మద్దిలేటిస్వామి కల్యాణం



నరసింహస్వామికి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

బేతంచెర్ల: మండల పరిధిలోని వైష్ణవ పుణ్య క్షేత్రమైన మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో వైశాఖ మాసం బహుళ ఏకాదశి శుక్రవారం సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఉప కమిషనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో వేదపండితులు జ్వాలా చక్రవర్తి, కళ్యాణ చక్రవర్తి వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా కల్యాణాన్ని జరిపించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కల్యాణాన్ని తిలకించారు.

రాయితీపై జీలుగ విత్తనాలు

సంజామల: ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు జీలుగ విత్తనాలను అందుబాటులో ఉంచామని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి అన్నారు. రైతులకు 50 శాతం రాయితీతో కిలో రూ.61.50తో అందిస్తున్నామని తెలిపారు. గరిష్టంగా ఎకరాకు 12 కిలోలు అందజేస్తామన్నారు. వరి సహా పంట సాగుకు ముందు జీలుగలు వేసి 40 రోజులు అయ్యాక భూమిలో దున్నితే భూసారం పెరుగుతుందన్నారు. పచ్చిరొట ఎరువులు వాడితే పంట దిగుబడి పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

బాలికల విద్యకు ప్రాధాన్యం



అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

బేతంచెర్ల: తల్లిదండ్రులు బాలురతో సమానంగా ఆడ పిల్లల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని.. వారిని ఉన్నత చదువులు చదివించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాధమ్మ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 12వ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. కిశోరి వికాసం, ఉన్నత విద్య, నైపుణ్యాలు, తదితర వాటిపై బాలికలకు అవగాహన కల్పించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



గాయపడిన పీరయ్య

కొలిమిగుండ్ల: అంకిరెడ్డిపల్లె సమీపంలోని ప్రధాన రహదారిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. కోవెల కుంట్ల మండల భీమునిపాడుకు చెందిన దూదేకుల పీరయ్య పని నిమిత్తం స్కూటర్‌పై అనంతపురం జిల్లా తాడిపత్రికి బయలుదేరాడు. మార్గమధ్యలోని అంకిరెడ్డిపల్లె శివారులో అదుపుతప్పి కింద పడడంతో పీరయ్యకు తీవ్రగాయాలు కాగా బాలుడు స్వల్పంగా గాయపడ్డాడు. వాహనదారుల సాయంతో ఇద్దరిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో బనగానపల్లె ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

డోన్ టౌన్: నిరుద్యోగ యువతకు ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని సంస్థ అడ్మిషన్స్ కో–ఆర్డినేటర్ హరిప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఆపై చదివిన 18 నుంచి 28 ఏళ్ల వయస్కులు అర్హులన్నారు. బెంగళూరులో 35 రోజుల పాటు ఉచిత వసతితో పాటు కంప్యూటర్ ట్యాలీ, జీఎస్టీ కంప్యూటర్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లిష్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్ తదితర వాటిపై ఉచిత శిక్షణ ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 9000487423 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

డ్రైనేజీ పనుల పరిశీలన




డ్రైనేజీని పరిశీలిస్తున్న మంత్రి బీసీ

కోవెలకుంట్ల: పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న డ్రైనేజీ వ్యవస్థను శుక్రవారం మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పరిశీలించారు. స్థానిక రంగరాజుపేట నుంచి మెయిన్ బజార్ వరకు ప్రస్తుతం ఉన్న డ్రైనేజీ స్థానంలో అండర్ డ్రైనేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంపీడీఓ వరప్రసాదరావు, డిప్యూటీ ఎంపీడీఓ ప్రకాష్‌నాయుడును ఆదేశించారు. ఆయా కాలనీల్లో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీరాజ్ డీఈ నాగశ్రీనివాసులు, ఏఈ చెంచయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నకిలీ మ్యాంగోస్

- బేనిషా పేరుతో ఇతర రకం విక్రయాలు
- మోసపోతున్న వినియోగదారులు





దుకాణంలో బంగినపల్లె మామిడి పేరుతో ఉంచిన ఇతర మామిడి పండ్లు

బనగానపల్లె: బంగినపల్లి బేనిషా మామిడి పండ్లకు ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు ఉన్న విషయం విధితమే. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఎంతో ఇష్టంగా ఈ మామిడి పండ్లను ఆరగిస్తారు. కొనుగోలు సమయంలో అప్పటి పరిస్థితులు, డిమాండ్‌ను బట్టి శక్తి మేరకు కొనుగోలు చేస్తారు. బనగానపల్లె ప్రాంతంలో కొన్ని చోట్ల మాత్రమే మామిడి తోటలు ఉండగా బంగినపల్లి బేనిషా మామిడికి ఉన్న డిమాండ్‌ను ఆసరాగా తీసుకుని కొందరు వ్యాపారులు బేతంచర్ల మండలంలోని యంబాయి, డోన్, ప్యాపిలి, పాణ్యం తదితర ప్రాంతాల నుంచి మామిడి పండ్లను తీసుకొచ్చి బంగినపల్లి పేరుతో విక్రయాలు సాగిస్తున్నారు. గత ఏడాది వంద మామిడి పండ్లు రూ.4–5 వేలు విక్రయించగా ఈ ఏడాది దిగుబడులు ఆశాజనకంగా లేవని రూ.5–6 వేలు విక్రయిస్తున్నారు. ఈ మామిడి కాయలు చూసేందుకు అచ్చం బంగినపల్లిని పోలి ఉండడంతో వినియోగదారులు గుర్తించలేకపోతున్నారు. బంగినపల్లి బేనిషా మామిడి తోలు పలుచగా ఉండి, విత్తనం వరకు తీపిగా ఉంటుంది. మాగిన తరువాత 10 రోజుల వరకు చేడిపోదు. ఇతర ప్రాంతాల నుంచి తెచ్చిన మామిడి పండ్లు తోలు మందంగా ఉండి విత్తనం వద్ద పుల్లగా ఉంటుంది. రెండు మూడు రోజుల్లోనే చేడిపోతుంది. వీటి విక్రయాలు బనగానపల్లె పరిసర ప్రాంతాల్లో ఎక్కువగా జరుగుతున్నాయి. కొన్నేళ్లుగా బంగినపల్లి మామిడి దిగుబడులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. వాతావరణం అనుకూలించగా దిగుబడి తక్కువగా ఉంటోంది. వీటిని ఎక్కువగా ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. వినియోగదారులకు అవసరమైన మేర బేనిషా మామిడి అందుబాటులో లేనందున వీటి పేరుతో ఇతర రకం మామిడి పండ్లను విక్రయించేస్తున్నారు.

నవాబుల పాలనలో విస్తారంగా తోటలు

బనగానపల్లె సంస్థానాన్ని నవాబులు పరిపాలించిన కాలంలో బనగానపల్లె ప్రాంతంలో మామిడితోటల పెంపకానికి ప్రాధాన్యత ఇచ్చారు. ఇక్కడి భూములు మామిడితోటల పెంపకానికి అనువుగా ఉన్నందున ఎక్కువ విస్తీర్ణంలో మామిడి తోటలను ఏర్పాటు చేశారు. వీటి పెంపకానికి ప్రత్యేకంగా బావులను తవ్వించి తోటమాలులను నియమించారు. ప్రస్తుతం బనగానపల్లె పరిసర ప్రాంతాల్లో మామిడి తోటల విస్తీర్ణం పూర్తిగా తగ్గిపోయింది. నవాబుల కాలంలో సుమారు 1200 నుంచి 1500 ఎకరాల్లో మామిడితోటలు ఉండగా నేడు ఈ 150–200 ఎకరాలకు పడిపోయింది.

ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటాం



బనగానపల్లె బేనిషా మామిడి పండ్ల పేరుతో ఇతర మామిడి పండ్లను విక్రయించినట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం. వ్యాపారులు ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన మామిడి పండ్లను విక్రయించుకోవచ్చు. అయితే వినియోగదారులను మోసం చేసి విక్రయాలు జరపడం సరికాదు.

–సతీష్‌కుమార్‌రెడ్డి, ఈఓ, బనగానపల్లె

ఘనంగా చౌడేశ్వరిదేవి పల్లకీ సేవ



చౌడేశ్వరిదేవి పల్లకీ సేవ నిర్వహిస్తున్న భక్తులు

బనగానపల్లెరూరల్: మండలంలోని నందవరం చౌడేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారి పల్లకీ సేవ శుక్రవారం ఘనంగా జరిగింది. ఉదయం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కామేశ్వరమ్మ, ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకం తదితర పూజలు జరిగాయి. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని విశేషంగా అలంకరించిన పల్లకీలో ఆశీనులు గావించి ఆలయ ప్రాకారంలో ప్రదక్షిణ చేయించారు. భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు.

ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట



ప్రత్యేక అలంకరణలో స్వామివారు



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

కొలిమిగుండ్ల: కోటపాడు బస్టాప్ సమీపంలో శుక్రవారం పంచవటి అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. వేదపండితులు విరుపాక్ష శాస్త్రి, శ్రీధర్‌శర్మ, నాగభూషణం, సాయి షణ్ముఖశర్మ, మహానందీశ్వరశర్మ మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. చివరి రోజు పూర్ణాహుతితో పూజలు ముగియడంతో భక్త జనం, మేళతాళాల మధ్య స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం పూర్తి చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. పోటు క్రిష్ణయ్య, ముక్కమల్ల వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్కభజన ఆకట్టుకుంది.

అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

సంజామల: పేరుసోముల పొలిమేర కోటపాడు మెట్ట వద్ద పంచవటి అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు శుక్రవారం కనుల పండువగా జరిగాయి. చివరి రోజు శాంతి హోమం, యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, మహామంగళి హారతి, హోమ పూజలతో విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆయల కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు.

కరోనా జాగ్రత్తలు పాటించండి

- ఆర్డీఓ నరసింహులు

డోన్ టౌన్: కరోనా కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఆర్డీఓ నరసింహులు అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించిన మార్గదర్శకాలను వివరించారు. దేశంలో కరోనా విస్తరిస్తోందన్నారు. ప్రజలు గుంపులు గుంపులుగా ఉండరాదని తెలిపారు. సమావేశాలు, సామూహిక ప్రార్థనలు, శుభకార్యాలకు వెళ్లాల్సి వస్తే మాస్కు తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. ముఖ్యంగా రైల్వేస్టేషన్లు, బస్టాండ్‌ల్లో కోవిడ్–19 నిబంధనలు పాటించాలన్నారు. వృద్ధులు, గర్భిణులు, పిల్లలు ఇళ్లలోనే ఉండడం ఉత్తమం అన్నారు. చేతులను తరచూ శుభ్రం చేసుకోవడంతో పాటు శానిటైజర్‌ను ఉపయోగించాలని, బహిరంగ ప్రదేశాల్లో తిరిగే సమయంలో మాస్కులు తప్పనిసరిగా ధరించాలని పేర్కొన్నారు. జ్వరం, చలి, దగ్గు, అలసట, గొంతు నొప్పి, రుచి లేదా వాసన కోల్పోవడం, తలనొప్పి వంటి లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించాలని తెలిపారు. కరోనా నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు



ఇంటిలో సోదాలు చేస్తున్న పోలీసులు

ప్యాపిలి: అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం జలదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని హుసేనాపురం గ్రామంలో సీఐ, ఎస్‌ఐ నాగార్జున సిబ్బందితో కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా గ్రామాల్లో నేరాలు, గొడవలు, అల్లర్లు జరగకుండా నివారించడమే ధ్యేయమన్నారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు తలెత్తితే ముందుగా పోలీసుల దృష్టికి తీసుకొచ్చి ఆ సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాల బారిన పడకుండా క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు.

31న చలో సిద్ధేశ్వరం



రాళ్లకొత్తూరులో కరపత్రాల పంపిణీ

బనగానపల్లె రూరల్: సిద్ధేశ్వరం అలుగు నిర్మించి రాయలసీమను కరువు నుంచి కాపాడాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31న రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన సిద్ధేశ్వరం బహిరంగ సభను విజయవంతం చేయాలని యాగంటి బసవేశ్వర రైతు సంఘం కార్యదర్శి ఎంసీ కొండారెడ్డి పిలుపు ఇచ్చారు. శుక్రవారం రాళ్లకొత్తూరు గ్రామంలో రైతులకు కరపత్రాలను పంపిణీ చేశారు. అలుగు నిర్మించడం వల్ల లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించవచ్చని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

డోన్ టౌన్: జలదుర్గం 33 కేవీ లైన్ షిఫ్టింగ్ పనుల కారణంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ నాగేశ్వరరెడ్డి తెలిపారు. ధర్మారం, చింతలపేట, కన్నపకుంట, గోసానిపల్లె, కోట్ల వారిపల్లె తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. వ్యవసాయానికి ఇచ్చే త్రీఫేస్ కరెంటు తెల్లవారుజామున 5 గంటల నుంచి 10 గంటల వరకు, మళ్లీ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఉంటుందని తెలిపారు.

వివాహ వేడుకల్లో కాటసాని

బనగానపల్లె: స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో యనకండ్ల గ్రామానికి చెందిన గొల్ల అంకన్న యాదవ్ కుమార్తె అనిత, మనోజ్‌ల వివాహానికి శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన వివాహాలకు హాజరయ్యారు. అలాగే పట్టణంలోని ఓ ప్రైవేట్ వైద్యశాల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, కోడూరు రామచంద్రరెడ్డి తదితరులు ఉన్నారు.

శుభకార్యం

బేతంచెర్ల: పట్టణంతో పాటు మండలంలోని ఎం.పెండేకల్లు, బలపాలపల్లె, రుద్రవరంలో జరిగిన వివాహాలకు బుగ్గన అర్జున్‌రెడ్డి హాజరయ్యారు. పట్టణానికి చెందిన బుగ్గన రామిరెడ్డి, లక్ష్మీదేవి దంపతుల కుమారుడు పరమేష్‌రెడ్డి, నాగజ్యోతి, రుద్రవరం గ్రామానికి చెందిన తిమ్మారెడ్డి, లలితమ్మ కొడుకు పవన్ కుమార్, శిరీష, ఎం.పెండేకల్లు గ్రామంలో మాధవి, మహేష్, బలపాలపల్లెలో సర్పంచ్ చిన్న మద్దమ్మ, ఎద్దులన్న కొడుకు అశోక్, ఎంపీటీసీ మరియ్మ, తిమ్మయ్య కుమార్తె మనిషా వివాహాలకు హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రుడు, మురళీ కృష్ణ, జాకీర్ ఉన్నారు.

వ్యక్తిపై దాడి.. కేసు నమోదు

బేతంచెర్ల: మండల పరిధిలోని గోరుమానుకొండ తండా గ్రామానికి చెందిన వెంకటేష్ నాయక్‌పై అదే గ్రామానికి చెందిన శివుడు నాయక్ నగదు విషయంలో గొడవపడ్డాడు. కొడవలితో దాడి చేసి గాయపరిచాడు. బాధితుడు వెంకటేష్ నాయక్ ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖరప్ప శుక్రవారం తెలిపారు.

రక్తదానం

డోన్ టౌన్: స్థానిక ప్రభుత్వ ఐటీఐ ఉద్యోగులు, విద్యార్థులు శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తాన్ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కర్నూలు సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో 36 మంది ఐటీఐ విద్యార్థులు రక్తదానం చేశారు. వీరికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, కోఆర్డినేటర్ రమేష్‌బాబు, ల్యాబ్ టెక్నిషియన్లు మల్లికార్జున, దామోధర్ తదితరులు పాల్గొన్నారు.

భవనం.. నిరుపయోగం



రైతుల ప్రయోజనాల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ప్రభుత్వ భవనం నిరుపగయోగంగా మారింది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కొలిమిగుండ్లలో రెండు రైతు భరోసా కేంద్రాలు నిర్మించి 2024 ఎన్నికల కంటే ముందుగానే ప్రారంభించారు. ఒకటి వాడుకలో ఉండగా రెండో రైతు భరోసా కేంద్రంలో సిబ్బంది చేరకపోవడంతో ప్రస్తుతం నిరుపయోగంగా ఉంది. ముందు భాగంలో కంపచెట్లు పెరుగుతున్నాయి. ఈ కేంద్రం కొలిమిగుండ్ల, మీర్జాపురం రైతులకు సేవలు అందించాల్సి ఉంది. అధికారులు స్పందించి ఉపయోగంలోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.

–కొలిమిగుండ్ల

వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకం

ప్యాపిలి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్యాపిలి మండల అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. యువజన విభాగం–బోరెడ్డి రఘునాథ్ రెడ్డి, మహిళా విభాగం–శివకుమారి, రైతు విభాగం–సంకిరెడ్డి యాదవ్, బీసీ సెల్–వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్–రమేష్, ఎస్టీ సెల్–వెంకటేశ్ నాయక్, మైనారిటీ సెల్–బషీర్, క్రిస్టియన్ మైనారిటీ సెల్–సుందరం, విద్యార్థి విభాగం–దినేష్, పంచాయతీరాజ్ విభాగం–భాస్కర్ యాదవ్, ఆర్‌టీఐ విభాగం–ఇంద్రసేనారెడ్డి, వలంటీర్ల విభాగం–జింకల అంజి, వీవర్స్ విభాగం–సోమశేఖర్, వాణిజ్య విభాగం–బాలరంగయ్య, వైఎస్సార్‌టీయూసీ–జగదీశ్వర్‌రెడ్డి, అంగన్‌వాడీ విభాగం–రామమహేశ్వరమ్మ, సాంస్కృతిక విభాగం–జయరామయ్య, సోషల్ మీడియా విభాగం–ప్రేమసాగర్ రెడ్డి, దివ్యాంగుల విభాగం–శివయ్య, పబ్లిసిటీ విభాగం–కమతం పుల్లారెడ్డిలను నియమించారు.

డోన్ అనుబంధ విభాగాల అధ్యక్షులు

డోన్ టౌన్ : వైయస్సార్‌సీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఆర్థికశాఖ మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథరెడ్డి సూచనలతో డోన్ మండల మరియు మున్సిపాలిటీలో వివిధ విభాగాల అధ్యక్షులను నీయమిస్తూ వైయస్సార్‌సీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

డోన్ మండల, మున్సిపల్ విభాగాల అధ్యక్షులు

యూత్ వింగ్	బుగ్గన జయచంద్రారెడ్డి	పి.వంశీకృష్ణ
మహిళా విభాగం	కె.కల్యాణి	డి.మైలాబీ
రైతు విభాగం	వేమా రెడ్డి	డి.వెంగళరెడ్డి
బీసీ సెల్	ఎర్రిస్వామి	వడ్డే జనార్దన్
ఎస్సీ సెల్	మద్దిలేటి	ఎం.విజయభాస్కర్
ఎస్టీ సెల్	డి.మధు	జి.శ్రీనివాస్
మైనార్టీ విభాగం	హుస్సేన్	ఎస్.రబ్బానీ
క్రిస్టియన్ మైనార్టీ సెల్	సురేష్	ఆదామ్
స్టూడెంట్ వింగ్	మనోహర్	టి.శశిధర్
పంచాయతీరాజ్ వింగ్	మధుసూదనరెడ్డి	కె.నాగేంద్రమూర్తి(మున్సిపల్)
ఆర్టీఐ వింగ్	లక్ష్మీరెడ్డి	బి.మోహన్
వలంటీర్ విభాగం	జానకి రాముడు	ఏ.పెద్దయ్య
చేనేత విభాగం	ఎం.లక్ష్మీనారాయణ	–
వాణిజ్య విభాగం	తిమ్మారెడ్డి	మేడ రాఘవేంద్ర గుప్త
వైఎస్సార్‌టీయూసీ	చిన్న మధు	ఎస్.హుస్సేన్‌బాషా
అంగన్‌వాడీ విభాగం	లక్ష్మీ	డి.శ్రీలత
కల్చరల్ వింగ్	తలారి చిన్న హనుమన్న	కుమ్మరి రాజు
సోషల్ మీడియా	టి.కృష్ణారెడ్డి	వడ్డే రంగస్వామి
దివ్యాంగుల విభాగం	టి.మదన్‌మోహన్	జి.మహేష్
పబ్లిసిటీ వింగ్	జి.అచ్చన్న	కంసల నాగరాజు

బేతంచెర్ల అనుబంధ విభాగాల అధ్యక్షులు

బేతంచెర్ల: బేతంచెర్ల మండలం, నగర పంచాయతీ పరిధిలో వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం శుక్రవారం ప్రకటన విడుదల చేసింది.

బేతంచెర్ల మండలం, నగర పంచాయతీ అనుబంధ విభాగాల అధ్యక్షులు

యూత్‌వింగ్	బి. వెంకటేశ్వర్‌రెడ్డి	ఆల ధరణికుమార్‌రెడ్డి
మహిళా విభాగం	పొలదాసు లక్ష్మీదేవి	దేవిరెడ్డి లక్ష్మీదేవి
రైతు విభాగం	యాదగిరి వెంకటేశ్వర్లు	గౌరు వెంకటరెడ్డి
బీసీ సెల్	బలిమి శ్రీనివాసులు	తలారి మల్లికార్జున
ఎస్సీ సెల్	ఏ.యాకోబ్	నడ్డి శ్రీనివాసులు
ఎస్టీ సెల్	ఎం. వెంకటేష్ నాయక్	కలింగిరి ఎల్లక్రిష్ణ
మైనార్టీ సెల్	షేక్ మహబూబ్‌బాషా	షేక్ టర్కీ చాంద్ బాషా
క్రిస్టియన్ మైనార్టీ	ఎస్. తిమోతి	గూని మహేష్
స్టూడెంట్ వింగ్	బండి మహేష్	షేక్ హసన్ అహ్మద్
పంచాయతీరాజ్ వింగ్	తోకల తిమ్మయ్య	డి. కమల్ సాహెబ్
ఆర్టీఐ వింగ్	కోడె వెంకటేశ్వర్లు	ద్వారం రమణారెడ్డి
వలంటీర్స్ వింగ్	లోడుగు రాముడు	కె. శివ ఆచారి
వీవర్స్ వింగ్	వై. జయరామిరెడ్డి	జి. విజయరాముడు
వాణిజ్య విభాగం	ఏవీ. రమణారెడ్డి	ఎస్ఎండీ శుభాన్
వైఎస్సార్‌టీయూసీ	ఏం. మహేష్	ఎర్రగుంట్ల రాజు
అంగన్‌వాడీ విభాగం	బీ. హైమావతి	ఏ. ఇందుమతి
కల్చరల్ వింగ్	ఎం. రామేశ్వరరెడ్డి	పి. చంద్రశేఖర్
సోషల్ మీడియా	గంటల శివయ్య	మస్సి రామనాయుడు
దివ్యాంగుల విభాగం	టి. సురేష్	ఎం. రామకృష్ణారెడ్డి
పబ్లిసిటీ వింగ్	పి. వెంకటస్వామి	షేక్ వలిబాషా

సేంద్రియ ఎరువులు ఉత్తమం



మాట్లాడుతున్న కేవీకే సీనియర్ శాస్త్రవేత్త ధనలక్ష్మి

బనగానపల్లె రూరల్: రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన సీనియర్ శాస్త్రవేత్త ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం యాగంటిపల్లె గ్రామ సమీపంలోని కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే)లో యాగంటిపల్లె, తమ్మడపల్లె గ్రామాలకు చెందిన రైతులకు వరిసాగు భూముల్లో సేంద్రియ ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సేంద్రియ ఎరువుల వినియోగంతో నేల సారవంతం అవుతుందన్నారు. వ్యవసాయంలో ఖర్చులు తగ్గి ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. మరో శాస్త్రవేత్త డాక్టర్ రమణయ్య సమగ్ర ఎరువుల యాజమాన్యంపై రైతులకు వివరించారు. మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువుల అవశ్యకతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహానంది వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జయలక్ష్మి, వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు శిరీష, శివజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎంయూ కృషితోనే జీఓ అమలు



స్వీట్లు పంచుకుంటున్న ఎన్‌ఎంయూ నాయకులు

డోన్ టౌన్: ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి దోహదపడే జీఓ నంబర్ 1–2019 అమలుకు ఎన్‌ఎంయూ పోరాటమే కారణమని ఆ సంఘం డోన్ డిపో అధ్యక్షకార్యదర్శులు రామయ్య, బాల మద్దయ్య అన్నారు. శుక్రవారం స్థానిక డిపో ఎదుట యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. స్వీట్లు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. జీఓ అమలు చేయాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ పలు మార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. జీఓ అమలుకు శ్రీకారం చుట్టడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మల్లికార్జున, మాధవస్వామి, నాగార్జున, మద్దిలేటి, రమణ ఆచారి, ధనుంజయ, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.